www.prajanaava.in

Telugu Daily

ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: **Hyderabad, Rangareddy, Karimnagar** Circulated to: **Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 72 | గురువారం | 22 అక్టోబర్, 2026



వెల్‌డన్ భారత్

- ఒకేరోజు ఐదు స్వర్ణాలు సహా 22 పతకాలు
- పారా క్రీడల్లో సత్తా చాటుతున్న క్రీడాకారులు

7



కులూ సంబరాలు

హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందిన కులూ దసరా ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామి రఘునాథుడి రథయాత్ర, వందలాది దేవతామూర్తుల పల్లకీల రాకతో చారిత్రక రథమైదానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఏడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను తిలకించేందుకు దేశవిదేశాల నుంచి వేలాది మంది భక్తులు, పర్యాటకులు తరలివచ్చారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ కవీందర్ గుప్తా సహా పలువురు ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ సంగీత వాయిద్యాల మధుర ధ్వనులు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవాలు కన్నులపండువగా సాగాయి. 16వ శతాబ్దం నుంచి కొనసాగుతున్న ఈ సంప్రదాయం కులూ లోయ గొప్ప సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనమని మానవశాస్త్ర నిపుణురాలు సోనాలి గుప్తా పేర్కొన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో విజయదశమితో దసరా ముగియగా, కులూలో మాత్రం అప్పుడే ఉత్సవాలు ప్రారంభం కావడం విశేషం.



ఎస్‌బీఐ ఖాతాదారుల
డేటా లీక్

- డార్క్ వెబ్‌లో 3,897 మంది వ్యక్తిగత వివరాలు
- బ్యాంకు ఖాతాల్లోని సొమ్ముకు పూర్తి భద్రత
- 3.75 లక్షల రికార్డుల ప్రాథమిక పరిశీలనలో గుర్తింపు
- సైబర్ భద్రతా సంస్థతో విచారణ

7

రెండు గంటల్లోపే
పూర్తిస్థాయి సబ్‌స్క్రిప్షన్

- జియో ఐపీఓకు భారీ స్పందన
- తొలి రోజు 3.01 రెట్లు దరఖాస్తులు

7





పోలీసుల సంక్షేమానికి భరోసా

హోంగార్డుల ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంపు

- కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు గరిష్ఠంగా రూ.2 కోట్ల పరిహారం
- 2028 నాటికి శాఖలో ఖాళీలన్నీ భర్తీ చేస్తాం త్వరలో మరో 5వేల ఉద్యోగాలు
- అమరవీరుల పరిహారం భారీగా పెంపు • శాంతిభద్రతలే రాష్ట్రాభివృద్ధికి పునాది
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తించే పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీను అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఎక్స్‌గ్రేషియాను భారీగా పెంచినట్లు వెల్లడించారు. కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్, ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారుల వరకు పరిహారాన్ని పెంచినట్లు వివరించారు. హోంగార్డుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఘోషామహల్‌లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం గణనీయంగా పెంచిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.



3లక్షల వీసాలు రద్దు

- అక్రమ వలసలపై ట్రంప్ ఉక్కుపాదం
- ఉల్లంఘనలకు పాల్పడిన విదేశీయులపై కఠిన చర్యలు
- బర్త్ టూరిజం కోసం వచ్చినవారి వీసాలే ఎక్కువ
- వీసా స్క్రీనింగ్, సోషల్ మీడియా పరిశీలన మరింత విస్తృతం

2

యాదాద్రి ఐదో యూనిట్‌లో
ఉత్పత్తి ప్రారంభం

- గ్రిడ్‌కు అనుసంధానమైన 800 మెగావాట్ల యూనిట్
- 4వేల మెగావాట్ల సామర్థ్యంతో పూర్తిస్థాయికి చేరిన ప్లాంట్

2

యాదాద్రి ఐదో యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభం

- గ్రిడ్‌కు అనుసంధానమైన 800 మెగావాట్ల యూనిట్
- 4వేల మె.వా. సామర్థ్యంతో పూర్తిస్థాయికి చేరిన ప్లాంట్

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి రంగంలో కీలక ముందడుగు పడింది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో చివరిదైన ఐదో యూనిట్ నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభమైంది. 800 మెగావాట్ల సామర్థ్యమున్న ఈ యూనిట్‌ను అక్టోబరు 20న విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానించారు. దీంతో రాష్ట్ర విద్యుత్ సరఫరాకు మరింత ఊతం లభించే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టీజీ జెన్‌కో) ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ప్లాంట్‌లో ఐదు యూనిట్లు ఉన్నాయి. ఒక్కో యూనిట్ సామర్థ్యం 800 మెగావాట్లు కాగా, మొత్తం స్థాపిత సామర్థ్యం 4,000 మెగావాట్లు. మొదటి దశలో రెండు, రెండో దశలో మూడు యూనిట్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే నాలుగు యూనిట్లు వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. తాజాగా ఐదో యూనిట్‌ను గ్రిడ్‌కు అనుసంధానించిన అనంతరం, తదుపరి వాణిజ్య కార్యకలాపాలకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా మాన్యువల్‌గా నిలిపివేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, టీజీ జెన్‌కో సీఎండీ మార్గదర్శకత్వంలో ఈ ఘట్టాన్ని సాధించినట్లు సంస్థ ప్రకటనలో తెలిపింది. ఐదో యూనిట్ గ్రిడ్ అనుసంధానంలో కీలక పాత్ర పోషించిన బీహెచ్‌ఈఎల్, టీజీ జెన్‌కో బృందాలను సీఎండీ డాక్టర్ ఎస్. హరీశ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజీ జెన్‌కో డైరెక్టర్ (థర్మల్ అండ్ ప్రాజెక్ట్స్) వై. రాజశేఖర్‌రెడ్డి, చీఫ్ ఇంజినీర్ పి.వి. శ్రీనివాస్, రెండో దశ నిర్మాణ విభాగం చీఫ్ ఇంజినీర్ జె. సూర్యనారాయణ పాల్గొన్నారు.



సౌరవ్, ఆశుతోష్‌కు ఊరట

- కస్టడీ ముగియడంతో విడుదలకు ఎస్‌ఈఎం ఆదేశం
- హైకోర్టులో దక్కని ఊరట.. మేజిస్ట్రేట్ నిర్ణయంపై ఆశలు

న్యూఢిల్లీ: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ నెల 14న జరిగిన నిరసనకు సంబంధించిన కేసులో సిటిజెన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలకు ఊరట లభించింది. వారి న్యాయ కస్టడీ గడువు ముగియడంతో బుధవారం వారిని విడుదల చేయాలని ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్‌ఈఎం) ఆదేశించారు. ఈ సందర్భంగా ఇద్దరినీ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, వారి పూచీకత్తులను కూడా సమర్పించారు. జంతర్ మంతర్‌లో నిరసనలకు అనుమతి లేని ప్రాంతంలోకి ప్రవేశించడంతోపాటు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి ఇచ్చిన బాండ్లను ఉల్లంఘించారనే ఆరోపణలపై దాస్, రంకాలను అక్టోబర్ 14న అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఐదు రోజుల న్యాయ కస్టడీకి పంపారు. ఈ నెల 19న మరో రెండు రోజుల పాటు కస్టడీని పొడిగించగా, ఆ గడువు బుధవారంతో ముగిసింది. మరోవైపు, తమ కస్టడీ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ సీజేపీ నేతలు దాఖలు చేసిన అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు బుధవారం తిరస్కరించింది. ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు నిర్ణయం కోసం వేచి చూడాలని సూచించింది. ఆ నిర్ణయంతోనూ న్యాయం జరగలేదని భావిస్తే అప్పీలేట్ కోర్టును ఆశ్రయించవచ్చని స్పష్టం చేసింది.

3 లక్షల వీసాలు రద్దు

- అక్రమ వలసలపై ట్రంప్ ఉక్కుపాదం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వీసా నిబంధనలను మరింత కఠినతరం చేశారు. ఆయన రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సుమారు మూడు లక్షల వీసాలను రద్దు చేసినట్లు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. వీటిలో 'బర్త్ టూరిజం' కోసం వచ్చినవారి వీసాలు అధికంగా ఉన్నట్లు సమాచారం. అలాంటి కార్యకలాపాలకు సహకరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి సంబంధించిన మరో నాలుగు వేల వీసాలనూ రద్దు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. హింసాత్మక ఘటనలు, ప్రజా భద్రతకు ముప్పు కలిగించే చర్యలు, మోసం, తప్పుడు సమాచార వ్యాప్తి, మద్యం తాగి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన విదేశీయుల వీసాలనూ రద్దు చేసినట్లు కథనాలు వెల్లడించాయి. ఈ వివరాలను అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పిగాట్ ధ్రువీకరించారు. అయితే, రద్దయిన వీసాల్లో ఏ దేశానికి చెందినవారి సంఖ్య ఎక్కువగా ఉందనే విషయాన్ని వెల్లడించలేదు. చరిత్రలో మరే అధ్యక్షుడూ ఇంత పెద్ద సంఖ్యలో వీసాలను రద్దు చేయలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికాలో ఉంటూ చట్టాలను ఉల్లంఘించే, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే విదేశీ పౌరులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మొత్తం రద్దయిన వీసాల్లో సుమారు రెండున్నర లక్షలు గతేడాది జనవరిలో రద్దు చేసినట్లు తెలిపారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ వలసదారులను వెనక్కి పంపించే చర్యలను వేగవంతం చేశారు. వీసా దరఖాస్తుల పరిశీలనను విస్తృతం చేయడంతో పాటు, వీసా జారీకి ముందు అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించే విధానానికీ ప్రాధాన్యం పెంచారు. స్థానిక చట్టాలను ఉల్లంఘించే విదేశీయులపై చర్యలను ముమ్మరం చేశారు. దీంతో గతంతో పోలిస్తే వీసాల రద్దు సంఖ్య రెట్టింపైనట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

వైభవంగా కులూ దసరా సంబరాలు

- రఘునాథుడి రథయాత్రతో ఏడు రోజుల ఉత్సవాలకు శ్రీకారం
- కొలువుదీరిన వందలాది దేవతామూర్తులు
- దేశవిదేశాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- 1,265 మంది అదనపు పోలీసుల మోహరింపు



కులూ: హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందిన కులూ దసరా ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామి రఘునాథుడి రథయాత్ర, వందలాది దేవతామూర్తుల పల్లకీల రాకతో చారిత్రక రథమైదానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఏడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను తిలకించేందుకు దేశవిదేశాల నుంచి వేలాది మంది భక్తులు, పర్యాటకులు తరలివచ్చారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ కవీందర్ గుప్తా సహా పలువురు ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ సంగీత వాయిద్యాల మధుర ధ్వనులు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవాలు కన్నులపండువగా సాగాయి. 16వ శతాబ్దం నుంచి కొనసాగుతున్న ఈ సంప్రదాయం కులూ లోయ గొప్ప సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనమని మానవశాస్త్ర నిపుణురాలు సోనాలి గుప్తా పేర్కొన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో విజయదశమితో దసరా ముగియగా, కులూలో మాత్రం అప్పుడే ఉత్సవాలు ప్రారంభం కావడం విశేషం. ఈ ఏడాది ఉత్సవాలకు 347కు పైగా దేవతామూర్తులను ఆహ్వానించగా, 200కు పైగా దేవతలు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఉదయం నుంచే కులూ జిల్లా నలుమూలల నుంచి అలంకరణలతో ముస్తాబైన దేవతామూర్తులు రఘునాథుడి నివాసమైన రఘునాథ్‌పురానికి చేరుకుని పూజలు నిర్వహించాయి. అనంతరం మధ్యాహ్నం రఘునాథుడు పల్లకీలో ధాల్‌పూర్‌కు బయలుదేరారు. అక్కడికి చేరుకోగానే 'జై శ్రీరామ్' నినాదాలతో లోయ మార్మోగింది. ఆ తర్వాత రఘునాథుడి రథయాత్ర ప్రారంభమైంది.

హిడింబాదేవి రాకతో 'దేవ మహాకుంభ్'

కులూ దసరాలో హిడింబాదేవికి ప్రత్యేక స్థానం ఉంది. కులూ రాజకుటుంబానికి మాతృమూర్తిగా భావించే ఆమె..



మనాలీ నుంచి రావడంతోనే 'దేవ మహాకుంభ్'గా పిలిచే దేవతల సమాగమం మొదలవుతుంది. ఈ పురాతన సంప్రదాయాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం ప్రత్యేకమైన అనుభూతినిచ్చిందని గవర్నర్ కవీందర్ గుప్తా పేర్కొన్నారు. రంగురంగుల దేవతామూర్తులు, సంప్రదాయ వాయిద్యాల నడుమ పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొందని పర్యాటకులు ఆనందం వ్యక్తం చేశారు. ఉత్సవాలకు భారీగా జనం తరలివస్తుండటంతో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. పట్టణాన్ని ఆరు విభాగాలుగా విభజించి, అదనంగా 1,265 మంది పోలీసు సిబ్బందితోపాటు 140 మంది హోంగార్డులను మోహరించారు. ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు కులూ పోలీసు సూపరింటెండెంట్ అభిషేక్ శేఖర్ తెలిపారు.

పోలీసుల సంక్షేమానికి భరోసా

ప్రజానావ, హైదరాబాద్: శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తించే పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఎక్స్‌గ్రేషియాను భారీగా పెంచినట్లు వెల్లడించారు. కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్, ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారుల వరకు పరిహారాన్ని పెంచినట్లు వివరించారు. హోంగార్డుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఘోషామహల్‌లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం గణనీయంగా పెంచిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. కానిస్టేబుళ్లకు గతంలో రూ.40 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.కోటికి పెంచినట్లు చెప్పారు. హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు గతంలో అందించే రూ.45 లక్షలను రూ.కోటికి పెంచినట్లు వెల్లడించారు. ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లకు గతంలో రూ.45 లక్షలు, రూ.50 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.1.25 కోట్లకు పెంచినట్లు వివరించారు. డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ.50 లక్షల నుంచి రూ.1.50 కోట్లకు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రూ.కోటి నుంచి రూ.2 కోట్లకు పెంచినట్లు పేర్కొన్నారు. ఈ పెంపు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, అమరవీరుల త్యాగాల పట్ల ప్రభుత్వ గౌరవానికి నిదర్శనమని సీఎం అన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి బాధను ఎవరూ తీర్చలేరని, అయితే వారి కుటుంబాలకు భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. అమరవీరుల కుటుంబాలు తాము ఒంటరివారమనే భావనకు గురికావద్దని, ప్రభుత్వం, పోలీసు శాఖ, సమాజం వారికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.

2028 నాటికి అన్ని ఖాళీల భర్తీ

రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటేనే పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు సమర్థమైన పోలీసు వ్యవస్థ అవసరమని తెలిపారు. పోలీసు శాఖలో మరో ఐదు వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టామని, 2028 నాటికి అన్ని ఖాళీలను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించినట్లు చెప్పారు. సిబ్బంది కొరతను అధిగమించి పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు. పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం, వారి పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించి, హోంగార్డు నుంచి



డీజీపీ స్థాయి వరకు పోలీసు సిబ్బంది పిల్లలకు చదువుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. పోలీసు కుటుంబాలకు విద్యాపరమైన భరోసా కల్పించడమే ఈ చర్య ఉద్దేశమన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా ఉపాధి అవకాశాలతోపాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.

సాంకేతికతతో నేరాల కట్టడి

మారుతున్న నేరాల స్వభావానికి అనుగుణంగా పోలీసు శాఖను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజల భద్రతలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని సూచించారు. అయితే సాంకేతికత పెరిగినంత మాత్రాన పోలీసుల్లో మానవీయ దృక్పథం తగ్గకూడదని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను సీఎం ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి సరఫరా, వినియోగాన్ని నియంత్రించడంతోపాటు యువతలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ఈగల్ ఫోర్స్ చేస్తున్న కృషిని, డీజీపీ నాయకత్వాన్ని అభినందించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ ఆహార పదార్థాల విక్రయదారులపై కూడా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. కల్తీని అరికట్టేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. మహిళలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఈ ఏడాది మార్చిలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు, చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్నప్పుడు తక్షణ రక్షణ అందించేందుకు ఏప్రిల్‌లో 'స్పందన – తక్షణ రక్షణ బృందాల'ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రేవంత్‌రెడ్డి అన్నారు. దేవ్‌సింగ్, ప్రమోద్ కుమార్, గాజుల సౌమ్య వంటి వారు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. పోలీసుల త్యాగాలు ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంచుతాయని తెలిపారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణను బలంగా, నిజాయితీని గౌరవంగా భావించాలని సీఎం సూచించారు. ప్రజలకు భరోసా కల్పించడమే పోలీసులకు లభించే గొప్ప గుర్తింపని అన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి పోలీసు శాఖ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలను పటిష్టం చేయాలని ఆకాంక్షించారు.

మైసూరు దసరా వేడుకల్లో రేవంత్‌రెడ్డి

కర్ణాటకలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కర్ణాటక సీఎం ఆహ్వానం మేరకు బుధవారం మైసూరుకు చేరుకున్న రేవంత్ రెడ్డి.. దసరా వేడుకల్లో భాగంగా నిర్వహించిన చారిత్రక జంబూ సవారీని తిలకించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచే జంబూ సవారీలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. కన్నడ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మైసూరు రాజభవనం ముందు నిర్వహించిన ఈ వేడుకలు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పాయి. జంబూ సవారీని వీక్షించడానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దసరా ఉత్సవాల్లో పాల్గొని సంప్రదాయ వేడుకలను తిలకించారు. కర్ణాటక రాష్ట్ర పండుగగా జరుపుకునే మైసూరు దసరా ఉత్సవాలు భారతీయ చారిత్రక వారసత్వం, కళలు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తాయి. ఈ వేడుకల్లో కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తోపాటు పలువురు దేశీయ, విదేశీ ప్రముఖులు పాల్గొని జంబూ సవారీని వీక్షించారు. సంప్రదాయ కళారూపాలు, వైభవోపేతమైన ఊరేగింపుతో మైసూరు దసరా వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ కళావైభవం

- డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ –2026లో ప్రత్యేక కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరగనున్న ఈ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో తెలంగాణ సంప్రదాయాలు, జానపద కళలు, శాస్త్రీయ సంగీతం, నృత్య ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లపై బుధవారం సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రారంభోత్సవం, అతిథుల స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార వ్యూహాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ కళారూపాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి, తెలంగాణ సంస్కృతిని అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేయాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు రక్షా ఎక్స్‌పో నిర్వహించనున్నారు. చివరి రోజైన డిసెంబర్ 9న ఏర్పాటు చేయనున్న ఎయిర్ షోను వీక్షించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అదే రోజు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక కల్చరల్ కార్నివాల్ నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. వివిధ కళారూపాలు, సంప్రదాయ ప్రదర్శనలతో ఈ కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. గ్లోబల్ సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించేందుకు ఈ నెల 24న హైదరాబాద్‌లో, 29న న్యూఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో సమ్మిట్, రక్షా ఎక్స్‌పో వివరాలతో ఆకర్షణీయమైన హోర్డింగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌తో పాటు ఇతర ప్రముఖ ప్రాంతాల్లోనూ ప్రచార ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మార్గంతోపాటు నగరంలోని ప్రధాన రహదారులు, ప్రముఖ కూడళ్లు, స్టార్ హోటళ్ల వద్ద వెంటనే హోర్డింగులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతీయ స్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సామాజిక మాధ్యమాల ద్వారా సమ్మిట్ ప్రాధాన్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

తమిళనాడును ముంచెత్తిన వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం.. రెండు రోజులు భారీ వర్షాలు
- నాలుగు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు



చెన్నై: తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలకు చెట్లు నేలకూలగా, లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. బంగాళాఖాతంలోని నైరుతి ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడటంతో రానున్న రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) బుధవారం హెచ్చరించింది. మంగళవారం ప్రారంభమైన భారీ నుంచి అతి భారీ వర్షాలు రాత్రంతా కొనసాగాయి. చెన్నైలోని ఎంజీఆర్ నగర్‌లో అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నగరంలోని పలు ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో 10 నుంచి 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. బుధవారం ఉదయం వరకు వర్షాలు కొనసాగగా, ఆ తర్వాత చెన్నైలో తగ్గుముఖం పట్టాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అడపాదడపా వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో అధికారులు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. వర్షాలతో నగరానికి తాగునీరు అందించే జలాశయాల్లో నీటి నిల్వలు పెరుగుతున్నప్పటికీ, పలు ప్రాంతాల్లో వరదనీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తారామణి – ఓఎంఆర్ మార్గం, టి.నగర్‌లోని పలు ప్రాంతాలు నీటమునిగాయి. పూండి, చోళవరం, పుజల్, కన్నన్‌కోట్టై తెర్వోయ్ కండిగై, చెంబరంబాక్కం జలాశయాల పరివాహక ప్రాంతాల్లో 6.1 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ 103 వంట కేంద్రాల ద్వారా బుధవారం 37,600 ఆహార పొట్లాలను పంపిణీ చేసింది. జ్వర లక్షణాలను గుర్తించి చికిత్స అందించేందుకు అన్ని జోన్లలో వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. పెరుంగుడి, మనలి తదితర ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీటిని తొలగిస్తున్నారు. అక్టోబర్ 20 నాటికి 78,161 చెట్ల కొమ్మలను తొలగించినట్లు గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ వెల్లడించింది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సహాయక చర్యలను పరిశీలించారు.

అల్పపీడనంతో మరో రెండు రోజులు వర్షాలు

నైరుతి బంగాళాఖాతంలో తమిళనాడు తీరానికి సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బుధవారం ఉదయం 5.30 గంటలకు అల్పపీడనం ఏర్పడినట్లు ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇది ఉదయం 8.30 గంటల సమయానికి అదే ప్రాంతంలో కొనసాగుతున్నట్లు వెల్లడించింది. అనుబంధ ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఈ నెల 22న తూత్తుకుడి, తిరునల్వేలి, కన్యాకుమారి, తెన్‌కాశి, విరుదునగర్, రామనాథపురం, తేని, దిండిగల్, మదురై, కోయంబత్తూరు, నీలగిరి, శివగంగ, పుదుక్కోట్టై, తంజావూరు, తిరువారూర్, నాగపట్టణం, మయిలాడుతురై జిల్లాలతో పాటు పుదుచ్చేరిలోని కారైకాల్‌లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని ఐఎండీ తెలిపింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. కన్యాకుమారి, నీలగిరి, కోయంబత్తూరు జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

మళ్లీ కాలుష్య కోరల్లో ఢిల్లీ

- వాయు నాణ్యత క్షీణతతో గ్రాప్–1 ఆంక్షలు అమల్లోకి
- ఏకంగా 244కు చేరిన వాయు నాణ్యత సూచీ
- హోటళ్లు, రెస్టారెంట్లలో బొగ్గు, కట్టెల వినియోగంపై నిషేధం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ తీవ్రతరమవుతోంది. వాయు నాణ్యత సూచీ వేగంగా దిగజారడంతో వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) ఈ సీజన్‌లో తొలిసారిగా ఆంక్షలు విధించింది. ఢిల్లీతో పాటు జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) పరిధిలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్)–1 నిబంధనలను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. సీఏక్యూఎం ఛైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన ఢిల్లీ ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రస్తుత వాయు కాలుష్య పరిస్థితిని సమీక్షించడంతో పాటు, రానున్న రోజుల్లో కాలుష్య నివారణ చర్యలను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఢిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా నమోదై మధ్యస్థ స్థాయిలో ఉండగా, బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అది ఒక్కసారిగా 244కు పెరిగింది. దీంతో వాయు నాణ్యత 'పూర్' (నాసిరకం) కేటగిరీకి చేరినట్లు సీఏక్యూఎం వెల్లడించింది. రానున్న రోజుల్లోనూ ఇదే స్థాయిలో వాయు కాలుష్యం కొనసాగవచ్చని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది. వాయు నాణ్యత మరింత క్షీణించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించిన కమిషన్.. గ్రాప్–1 నిబంధనలను తక్షణమే



అమలు చేయడంతో పాటు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించింది.

బొగ్గు వినియోగంపై నిషేధం

గ్రాప్–1లో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లలో ఇంధనంగా బొగ్గు, వంట చెరకు వినియోగించడంపై నిషేధం విధించారు. డీజిల్ జనరేటర్లను అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించేందుకు అనుమతిస్తారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ ఆంక్షలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత విభాగాలకు సూచించారు.



లింగాయత్ సమాజ్ ఆత్మీయ సమ్మేళనంలో

ఎమ్మెల్యే మాజీ డీసీఎంఎస్ చైర్మన్

ప్రజానావ, జహీరాబాద్: జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు మరియు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్‌లోని బసవ ఫంక్షన్ హాల్లో జరిగిన లింగాయత్ సమాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. దసరా పండు గను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.దసరా పండుగను పురస్కరించుకొని లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం. బసవ ఫంక్షన్ హాల్, జహీరాబాద్ పట్టణం లో జహీరాబాద్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్. మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ప్రజల మధ్య ఐక్యతను, ఆత్మీయతను పెంపొ ందిస్తాయని, సంస్కృతిని భావిత రాలకు అందిస్తాయని అతిథులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇటీ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగు డంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నామా రవికిరణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వడియారంలో ఘనంగా అలయ్ బలయ్

ప్రజానావ, చేగుంట: చేగుంట మండలం వడియారం విజయదశమి పర్వదినాన్ని పుర స్కరించుకుని వడియారం శివ పంచాయతన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ వనదుర్గా మాత దేవాలయం, ఏడుపా యల వద్ద అలై-బలై కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిం ది. ఈ కార్యక్రమంలో శివ పంచాయతన హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్, ప్రధాన కార్య దర్శి, కోశాధికారిబి తో పాటు కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం కమిటీ సభ్యులు, భక్తులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వడియారం గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని పూజలు చేసి ప్రార్థించారు.



పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో
రక్తదాన శిబిరం ఏర్పాటు



ప్రజానావ, ఇబ్రహీంపట్నం: ఖాకీ గుండెల మాటున కరకు ధనమే కాదు.. సామాజిక శ్రేయస్సుకు పాటుపడే గుణం ఉందంటూ చాటారు ఆదిభట్ల పోలీసులు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా డీసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో తారా హాస్పిటల్ సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజారక్షణలో నిరంతరం పనిచేసే పోలీసులు విధి నిర్వహణతో పాటు రక్తదానం చేసి, మరికొందరికి ప్రాణదాతలుగా మారటానికి సిద్ధమయ్యారు. వారి స్ఫూర్తి కి తాము కూడా సై అంటూ యువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు సిబ్బంది పలువురు ఉత్సాహంగా రక్తదానాన్ని చేశారు.ఈ సందర్భంగా డీసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎందరో పోలీస్ అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని, ఉద్యోగ బాధ్యతలు వారు చూపిన స్ఫూర్తితో ప్రతి పోలీస్ అంకితభావంతో పని చేయాలన్నారు. విధి నిర్వహణతో పాటు సామాజిక సేవ కు కూడా ముందుకు వచ్చిన పోలీసులను, యువకులను అభినందించారు. రక్తదానం చేయటం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమని అన్నారు. రక్తదానంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి,యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సీఐ రమేష్, ఎస్ఐ లు వెంకటేష్, సత్యనారాయణ, సుందరయ్య, నోయల్ రాజ్, సోమయ్య, సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

డివైడర్‌కు ఢీకొని యువకుడి మృతి

ప్రజానావ, ఇబ్రహీంపట్నం: ద్విచక్రవాహనం ప్రమాదవ శాత్తు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కమ్మవారిపాలెం గ్రామం, నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ నుండి జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వలస వచ్చి గంగానగర్, బొంగులూరు లో నివాసం ఉంటున్న బిక్కి గోపికృష్ణ(43) ' కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 20నా మధ్యాహ్నం సుమారు 12 గంటల 30 నిమిషాలకు ఆయన తన కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ అనుమతి తీసుకుని భోజనం చేయడానికి ఇంటికి వచ్చారు. భోజనం ముగిం చుకొని తన ఫ్యాషన్ ప్రో బైక్‌పై తిరిగి కంపెనీకి బయలుదేరారు.

మధ్యాహ్నం సుమారు 1:30 నిమిషాల సమయంలో ఆదిభట్ల ప్రాంతంలోని మద్రాస్ ఫిల్టర్ కాఫీ వద్దకు చేరుకున్నాడు. ఆయన బైక్ పై నియంత్రణను కోల్పోయి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ వద్ద ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టాడు, దీంతో ఆయన రోడ్డుపై పడిపోగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.





మంగళపల్లిలో పీడీఎస్ బియ్యం పట్టివేత

మంగళపల్లిలోని న్యూ బన్సల్ రైస్ మిల్లులో 829 బస్తాలు గుర్తింపు

లారీలో మరో 51 బస్తాలు..

సివిల్ సప్లై అధికారులు తనిఖీలు

కొనుగోళ్లు, నిలువలపై అవమానాలు

ప్రజానావ, ఇబ్రహీంపట్నం: అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లి పరిధిలోని న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్ లో సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్, టాస్ఫోర్స్ అధికారులు పక్క సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లులో, అక్కడికి వచ్చిన లారీలో బియ్యం బస్తాలను గుర్తించిన అధికా రులు.. బియ్యం కొనుగోళ్లు, సరఫరా, నిల్వలకు సంబంధించిన వివరాలపై విచారణ జరపాలని కోరుతూ ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఉచితంగా అందిస్తున్నపీడీఎస్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారని, ఎవరైనా పీడీఎస్ బియ్యాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మిల్లులో 829 బస్తాలు.. లారీలో మరో 51

అధికారులు ఈ నెల 20న ఉదయం సుమారు 8.30 గంటలకు నిర్వహించిన తనిఖీల్లో మిల్లులో 50 కిలోల బరువున్న 677 బియ్యం బస్తాలు, 25 కిలోల బరువున్న 101 బస్తాలను గుర్తించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన టీఎస్-03-యూబీ-3399 నెంబర్ గల టాటా లారీలో 50 కిలోల బరువున్న మరో 51 బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ బియ్యం నిల్వలకు సంబంధించిన వివరాలను అధికారులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గీతేష్ బన్సల్తో పాటు బియ్యం సరఫరాకు సంబంధించి ప్రస్తావించిన శ్రీరామ్ లోహియా, భారతి ఇండస్ట్రీస్ యజమాని కపర్తి నాగభూషణం తదితరుల పాత్రపై విచారణ జరపాలని అధికారులు కోరారు.

నమూనాల పరీక్షలో ఎస్ఆర్కే గుర్తింపు

ఈ తనిఖీల్లో భాగంగా బియ్యం నమూనాలను సేకరించి సాంకేతిక అధికారులతో పరీక్షించగా, వాటిలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ (ఎఫ్ఆర్కే) ఉన్నట్లు నిర్ధారణ అయిందని సివిల్ సప్లైస్ అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బియ్యం మూలాలు, కొనుగోలు ప్రక్రియ, సరఫరా వివరాలపై అధికారులు దృష్టి సారించారు.

భారతి ఇండస్ట్రీస్ నుంచి కొనుగోలు

న్యూ బన్సల్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని గీతేష్ బన్సల్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం మోతే గ్రామ పరిధిలోని భారతి ఇండస్ట్రీస్ నుంచి బియ్యం కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గీతేష్ బన్సల్తో పాటు బియ్యం సరఫరాకు సంబంధించి ప్రస్తావించిన శ్రీరామ్ లోహియా, భారతి ఇండస్ట్రీస్ యజమాని కపర్తి నాగభూషణం తదితరుల పాత్రపై విచారణ జరపాలని అధికారులు కోరారు.

చట్ట ఉల్లంఘన జరిగిందంటూ ఫిర్యాదు

తెలంగాణ పీడీఎస్ రైస్ (కంట్రోల్) ఆర్డర్-2016లోని క్లాజ్ 17(ఈ) ఉల్లంఘన జరిగినట్లు ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లైస్ శాఖ ఫిర్యాదు చేసింది. బియ్యం కొనుగోళ్లు, నిల్వలు, సరఫరాకు సంబంధించిన పత్రాల పరిశీలనతో పాటు, బియ్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఏ అవసరానికి వినియోగించాల్సి ఉంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. పోలీసుల విచారణలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా ఈ వ్యవహారంలో వాస్తవాలు తేలనున్నాయి.

చిన్నారుల ఆశయాలకు చేయూత

యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 సేవా కార్యక్రమం

బియ్యం, పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేసిన వ్యవస్థాపకులు ఎస్.ఎల్. రాజేష్, డైరెక్టర్ సునీత

ప్రజానావ, మేడ్చల్: సేవా దృక్పథంతో చేపట్టే చిన్నచిన్న సహాయాలే చిన్నారుల జీవితాల్లో పెద్ద ఆశలకు పునాది వేస్తాయని యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 వ్యవస్థాపకులు ఎస్.ఎల్. రాజేష్, డైరెక్టర్ సునీత అన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల సంద ర్భంగా వారి ఆధ్వర్యంలో చిన్నారులకు బియ్యం, పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులతో పాటు పలు పాఠశాల లకు, స్థానిక ప్రజలకు అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపా రు. ముఖ్యంగా చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందించడం సంతోషంగా ఉందన్నారు.



మన చేతుల మీదుగా అందించే ప్రతి చిన్న సహాయం ఒక చిన్నారి జీవితంలో పెద్ద ఆశగా మారు తుందని పేర్కొన్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తూ, అవసర మైన వారికి అండగా నిలవడమే తమ సంస్థ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 సభ్యులను వారు అభినం దించారు. పండుగల సందర్భంగా సేవా కార్యక్ర మాలు చేపట్టడం ద్వారా సమాజంలో మానవత్వం, సహకారం, సామాజిక బాధ్యత మరింత బలపడ తాయని తెలిపారు. చిన్నారుల ముఖాల్లో చిరు నవ్వులు నింపడం, వారి భవిష్యత్తుకు తమ వంతు సహకారం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని నిర్వాహకులు పేర్కొ న్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు
కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలి

ప్రజానావ, మణుగూరు: ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిలక్ష్మీప్రసన్న పిలుపుని చ్చారు. బుధవారం స్థానిక డివిఆర్ ఫంక్షన్హాల్లో ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పినపాక నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారు ప్రసంగించారు. కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ పట్టభద్రుడిని కలిసి పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేయాలన్నారు. పార్టీ శ్రేణులంగా ఐక్యంగా పని చేస్తూ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పీఠినాకి నవీన్, కురం రవి, బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ తోలెం కళ్యాణి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





కర్మన్‌ఘాట్‌లో వైభవంగా దసరా

ప్రజానావ, రంగారెడ్డి: కర్మన్‌ఘాట్: క్రాంతి యువజన సంగం ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లోని రామలీలా మైదానంలో దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలు, సాంప్రదాయ వైభవం ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకలకు స్థానిక ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల సందడితో రామలీలా మైదానం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సంగం కమిటీ సభ్యులు బండారి కిషోర్ రెడ్డి, సుంకరి రమేష్ గౌడ్, చేగోని విఠల్ గౌడ్, చీర సత్యనారాయణ, గొరిగె బాబు గౌడ్, పాలెం శేఖర్ గౌడ్, చేగోని శ్రీనివాస్ గౌడ్, సూర్వి సాయి గౌడ్, రాచకొండ శ్రీనివాస్, గొరిగె సురేష్, చీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దసరా మహోత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించిన కర్మన్‌ఘా ట్ ప్రజలకు, భక్తులకు, మహిళలకు, యువతకు క్రాంతి యువజన సంగం కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నంచర్లలో ఘనంగా జమ్మి పూజా



ప్రజానావ, పెడనపల్లి: గడపల్లి మండలం నంచర్ల గ్రామంలో జర్నీ పూజ నిర్వహిం చారు శ్రీరామచంద్రస్వామి ఆలయంలో దుర్గాదేవిని ప్రతిష్టించారు వేద పండితులు మంత్రోచ్ఛారణ తో జమ్మి చెట్టుకు పూజలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటల వనజ, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
జన్మదిన వేడుకలు

ప్రజానావ, రంగారెడ్డి: ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు విజయదశమి రోజున ఘనంగా నిర్వహించారు. తన నివాసంలో అభిమానులు, నియోజకవర్గ నాయకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించారు. మీరు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని అభిమానులు ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. తనపై అభిమానాన్ని చూపి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. దసరా పర్వదినం రోజు తన పుట్టినరోజు కావడం ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ భోజనాల ఏర్పాట్లు చేయడం జరిగింది. నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, పర్సనల్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజానావ, మణుగూరు: దసరా పండుగ సందర్భంగా దసరా(జమ్మి) వేడుకలు చూసి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మణుగూరు మండలం కూనవరం సమీపంలోని కోడిపుం జులవాగు బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన కేసుపాక నవీన్ (20) తన స్నేహితుడైన అభినయ్ పాల్ అలియాస్ కళ్యాణ్ ఇంటికి మణుగూరుకు వచ్చాడు. ఈ క్రమంలో స్నేహితులు మనోజ్, సిద్ధు, పవన్‌లతో కలిసి దసరా పండుగ సందర్భంగా సింగరేణి గ్రౌండ్‌లో నిర్వహించిన జమ్మి వేడుకలను చూసేం దుకు మోటార్ సైకిల్‌పై వెళ్లారు. వేడుకలు చూసిన అనంతరం అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో నలుగురూ ఒకే ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా, కూనవరం సమీపంలోని కోడిపుం జులవాగు బ్రిడ్జి వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బైక్‌పై వెనుక కూర్చున్న నవీన్ కిందపడటంతో తలకు తీవ్ర గాయాలై, అధిక రక్తస్రావం జరిగింది.

దీంతో నవీన్‌ను మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమ ధ్యలోనే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామసేవలో శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి

భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న భక్తులు

ప్రజానావ, మంగపేట: మంగపేటమండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామివారు అది లక్ష్మి, చెంచు లక్ష్మి అమ్మవార్లతో కలిసి పల్లకిలో శోభా యాత్రగా నిర్వహించిన గ్రామసేవ కార్యక్రమం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా స్వామివారిని, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామం లో వీధి వీధినా ఊరేగించారు. గ్రామసేవలో భాగంగా స్వామివారు తమ వీధికి విచ్చేయడంతో భక్తజనం హారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించు కున్నారు. గ్రామస్తుల ందరూ తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపాకటాక్షాలు తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు.మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణలు, జయ జయధ్వనుల మధ్య గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత.. నీటి సంరక్షణపై దృష్టి

రామప్ప చెరువులో 29 అడుగుల నీటి నిల్వ.. రెండు రోజుల్లో నీటి విడుదలకు చర్యలు

మంత్రి సీతక్క వెల్లడి

ప్రజానావ, ములుగు: ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి, వర్షాలు తగ్గుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క నేతృత్వంలో గత ఆరు నెలలుగా వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని రామప్ప చెరువు, అక్కడి డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రామప్ప చెరువులో ప్రస్తుతం 29 అడుగుల మేర నీరు అందుబాటులో ఉందని తెలిపారు. గోదావరి నుంచి నీటిని పంపింగ్ చేసి చెరువులు, పరిసర ప్రాం తాలకు సరఫరా చేసే అవకాశాలను పరిశీ లిస్తున్నట్లు వెల్లడించారు. నీటి నిల్వలు పెరిగేందుకు ఏటా పాటించే విరామాన్ని దృష్టి లో ఉంచుకుని మరో రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులను కోరినట్లు పేర్కొన్నారు.

పలు ప్రాంతాలకు తాగునీరు

రామప్ప చెరువులోని నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట, మల్లంపల్లి పరిసర ప్రాంతాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని సీతక్క వివరించారు. నీటి సరఫరా వ్యవస్థలు, చెరువులపై ఆధారపడిన గ్రామాలు, భూగర్భ జలాల పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అతివృష్టి, అనా వృష్టి వంటి ప్రకృతి పరిణామాలను పూర్తిగా నియంత్రించడం ఎవరికీ సాధ్యం కాదని, ఇలాంటి పరిస్థితులను రాజకీయ ప్రయోజ నాలకు ఉపయోగించుకుని ప్రభుత్వాన్ని విమ ర్శించడం సరికాదని అన్నారు. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఉష్ణోగ్రతల మార్పు లు వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపు తున్నాయని పేర్కొన్నారు. ప్రకృతి సవాళ్లను ఎదుర్కొనేందుకు రాజకీయ విమర్శల కంటే సమష్టి కార్యాచరణ అవసరమన్నారు.

నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం

వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పునరు ద్ధరణ, బోర్ల రీచార్జ్ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఉ పాధి హామీ పథకం కింద గ్రామాల్లో విస్తృతంగా నీటి సంరక్షణ పనులు చేపట్టాలని సర్పంచులు, గ్రామస్థులకు పిలుపునిచ్చారు. కూలీల సంఖ్యను పెంచి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి నుంచే నీటి నిల్వలను పెంచుకుంటే భవిష్యత్తులో ఎద్దడి తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. సాగునీటి అవసరాల తో పాటు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సీతక్క స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగిం చుకోవాలని, వృథాను అరికట్టేందుకు ప్రజలం తా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రామప్ప–లక్నవరం కాలువ వంటి ప్రతి పాది త ప్రాజెక్టులతో పాటు ప్రత్యామ్నాయ నీటి వనరులను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభా వంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షి స్తామని, నీటి సంరక్షణలో ప్రజలంతా ప్రభు త్వానికి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.



దసరా వేళ పాలపిట్టలకు బంధ విముక్తి

హైదరాబాద్‌లో మూడు చోట్ల పోలీసుల దాడులు..

నాలుగు పక్షులకు విముక్తి

శుభశకునం పేరుతో మూగజీవుల అక్రమ విక్రయాలు

వన్యప్రాణులను హింసిస్తే కఠిన చర్యలు: సీపీ సజ్జనార్





ప్రజానావ, హైదరాబాద్: ఆకాశంలో స్వేచ్ఛగా విహరిం చాల్సిన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టలను కొందరు స్వార్థపరులు దసరా వేళ బోనుల్లో బంధించి హింసించారు. శుభశకునం పేరుతో పక్షులను అక్రమంగా నిర్బంధించి విక్రయాలకు పాల్పడు తున్నట్లు సమాచారం అందడంతో హైదరాబాద్ సిటీ పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరంలోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నాలుగు పాలపిట్టలను రక్షించారు. అనంతరం వాటిని అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

శుభశకునం పేరుతో అక్రమ వ్యాపారం

దసరా పండుగ సందర్భంగా పాలపిట్టను దర్శించుకోవడం సంప్రదాయంగా వస్తోంది. అయితే కొందరు దీన్ని ఆసరాగా చేసుకుని పక్షులను బంధించి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. లంగర్‌హౌస్‌లోని బాపుఘాట్ ఆలయం వద్ద ఇరుకైన బోనులో బంధించిన రెండు పాలపిట్టలను పోలీసులు విడిపించి కేబీఆర్ పార్క్ అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఛత్రినాకలోని శ్రీ చిత్రగుప్త స్వామి ఆలయం వద్ద చెట్టుకు బోను వేలాడదీసి బంధించిన మరో పాలపిట్టను రక్షించారు. మంగళహాట్‌లోని బాలాజీనగర్ గుడి సమీపంలో బోనులో ఉంచిన ఇంకో పాలపిట్టకు విముక్తి కల్పించారు.

కఠిన చర్యలు తప్పవు

పండుగ వేళ మూగజీవులను హింసిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. పాలపిట్టలను అక్రమంగా బంధించిన వారిపై అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జీవకారుణ్యమే అసలైన భక్తి

పండుగ పేరుతో పక్షులను బంధించి, ఆహారం, నీరు లేకుండా ఇబ్బందులకు గురిచేయడం అమానవీయమని సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణభయంతో బోనులో విలవిల్లాడుతున్న పక్షిలో శుభాన్ని ఎలా చూడగలమని ప్రశ్నించారు. నిజమైన భక్తి అంటే జీవకారుణ్యమే తప్ప ప్రకృతిని బంధించడం కాదని పేర్కొన్నారు. డబ్బు కోసం వన్యప్రాణుల స్వేచ్ఛను హరించే చర్యలను ఎవరూ ప్రోత్సహించవద్దని పిలుపునిచ్చారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

వన్యప్రాణులకు హాని తలపెట్టే ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సజ్జనార్ కోరారు. ఇందుకోసం 1800-425-5364, 9803338666 టోల్‌ఫ్రీ నంబర్లతో పాటు డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. మూగజీవుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. బ్లింకిట్ డెలివరీ బాయ్ దుర్మరణం



ప్రజానావ, మేడ్చల్: గుండ్లపోచంపల్లి ఫ్లైఓవర్ సమీప ంలోని విజేత సూపర్ మార్కెట్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్లింకిట్ డెలివరీ బాయ్ మహాపత్తర్ జీవన్ కుమార్ (22) మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు వ్యక్తులు గాయపడగా, వారిలో అజీబుర్ అలీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీవన్ కుమార్ మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా, మరో మోటార్‌సైకిల్ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన జీవ న్ కుమార్ ముందుగా వెళ్తున్న లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు జీవన్ కుమార్‌ను చికిత్స నిమిత్తం శ్రీకర ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు.మరో మోటార్‌సైకిల్‌పై ఉ న్న ఇద్దరు వ్యక్తులు కూడా ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిలో అజీ బుర్ అలీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణాలు దర్యాప్తు చేపట్టారు.



కొర్విచేడ్‌లో దేవి నవరాత్రులు

యువ సర్పంచ్ పి నవీన్ రెడ్డి

ప్రజానావ, బషీరాబాద్: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచేడు గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలు బతుకమ్మ సంబరాల పండుగకు ముఖ్య అతిథిగా సర్పంచ్ పోలీస్ నవీన్ రెడ్డి హాజరైనారు. సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవానికి సంస్కృతికి పత్రిక అయిన బతుకమ్మ పండుగ సంబరాలకు డ్వాక్రా మహిళలు, గ్రామ మహిళలు అందరు కలిసి సాంప్రదాయ ప్రకారము రంగురంగుల తంగేడు పూలు, బంతిపూలు, రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి సాంప్రదాయ పాటలతో ఆడిన మహిళ ,మాట్లాడుతూ సర్పంచ్ కూడా మహిళలతో ఆటపాటలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బి అనిల్ కుమార్ వార్డు మెంబర్లు, బలమని, వెంకట్ రెడ్డి, పరుశు రాం, లక్ష్మి, గౌరమ్మ, దత్తు, రాజు, గ్రామ అధ్యక్షురాలు నస్రిన్ బేగం, వివో ఏ రేణుక, అంజులమ్మ, శానమ్మ అనసూయ గౌరమ్మ తోటి మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా దసరా

పట్టణ అధ్యక్షులు ముజాఫర్ హుసేన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

ప్రజానావ, జహీరాబాద్: జహీరాబాద్. కోహిర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మీర్ ముజాఫర్ హుసేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా సంబరాలు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి మత సమరస్యనికి ప్రతీకగా నిలిచింది. మంగళవారం నాడు సాయంత్రం కోహిర్ పట్టణంలోని దసరా ఘాట్ వద్ద ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించుకొనే దసరా ఉత్సవాల్లో భాగంగా కోహిర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ హుసేన్ సొంత ఖర్చుతో నిర్వహించిన సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ హస్నన్ జవీద్ లు కలిసి సంబరాల్లో పాల్గొని కోహిర్ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన అధ్యక్షులు ముజఫర్ మాట్లాడుతూ కోహిర్ పట్టణం గంగా జామున తాహేజిబ్ కు మారుపేరని, గతంలో ఉన్న అనవయితిని కొనసాగించాలనే ఉద్దేశంతో కార్యక్రమన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని రాబోయే రోజుల్లో ఇది కొనసాగుతుందని అన్నారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోహిర్ పట్టణ వాసులకు ముజాఫర్ తీపిని తినిపించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్, వైస్ చైర్మన్ హన్నన్ జవీద్, కౌన్సిలర్లు ఆహేమద్ బాలల, కుమారి శిరీష రాణి, మొహమ్మద్ రఫీ, మాజీ ఆత్మ కమిటీ మెంబర్ జలిల్ ఆహేమద్, మాజీ వైస్ ఎంపిపి షకీర్ అలీ, యూసుఫ్ పటేల్, నగేష్, పరమేష్, మతిన్ తదితరులు పాల్గొన్నారు.



మోడీ, భగవత్ ప్రకటనల్లోని అవాస్తవాలను ఎండగట్టాలి

ప్రజల్లోకి రాజ్యాంగ విలువలు, ప్రజా సమస్యలపై వాస్తవాలు

సీపీఐ జాతీయ కార్యదర్శి డి కె. రామకృష్ణ పిలుపు




ప్రజానావ, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేస్తున్న ప్రకటనల్లోని అవాస్తవాలను ప్రజలకు వివరించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రజాస్వా మ్యం, రాజ్యాంగ విలువలు, ప్రజా సమస్యలపై వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. విజయదశమి వేడుకల సందర్భంగా మోదీ, భగవత్ వేర్వేరు ప్రాంతాల్లో ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించార ని రామకృష్ణ ఆరోపించారు. దేశవ్యా ప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షాలు, విద్యార్థులు, యువత పోరాడుతుంటే.. వాటిని పరిష్కరిం చకుండా ఉద్యమకారులకు విదేశీ శక్తుల మద్దతు ఉందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కోట్లాది మంది ఓట్ల తొలగింపునకు కారణమైన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడాన్ని సైతం వారు తప్పుపడుతు న్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని బలహీనపరు స్తున్నారని రామకృష్ణ ఆరోపించారు. సెక్యులరిజం గురించి మాట్లాడటమే తప్పన్నట్లుగా చిత్రీకరిస్తున్నా రని విమర్శించారు. ఎన్డీఏ పాలనలో మైనార్టీలపై దాడులు పెరిగాయని, వారిని రెండో శ్రేణి పౌరులుగా చూస్తూ పాలనలో భాగస్వామ్యం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. 'విభజించు.. పాలించు' విధానంతో మైనార్టీలకు వ్యతిరేకంగా మెజార్టీ హిందువులను రెచ్చగొట్టి బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజకీయ లబ్ధి పొందుతున్నాయని విమర్శించారు. తిరిగి ప్రతిపక్షాలే సమాజాన్ని చీలుస్తున్నాయంటూ విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్నీ అమలు చేయకుండా, గత 12 ఏళ్లలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. దేశంలో అవినీతిని పెంచి పోషిస్తూ, కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఐక్యంగా పోరాడాలని రామకృష్ణ పిలుపునిచ్చారు.

ఎంబీబీఎస్ ఖాళీ సీట్లకు స్ట్రే వేకెన్సీ కౌన్సెలింగ్

కన్వీనర్ కోటాలో ఐదు సీట్ల భర్తీకి నోటిఫికేషన్

వెబ్ ఆప్షన్ల నమోదుకు నేటి ఉదయం 10 గంటల వరకు గడువు

సీటు తీసుకుని చేరకపోతే రూ.20 లక్షల జరిమానా.. మూడేళ్లపాటు డిబార్



ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ నాన్‌మైనారిటీ, మైనారిటీ వైద్య కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా ఖాళీ సీట్ల భర్తీకి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం (కేఎన్ఆర్‌యూహెచ్ఎస్) స్ట్రే వేకెన్సీ వెబ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 21 మధ్యాహ్నం 12 గంటల నుంచి అక్టోబర్ 22 ఉదయం 10 గంటల వరకు విశ్వవి ద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని రిజిస్ట్రార్ సూచించారు. గతంలో నిర్వహించిన మాప్-అప్ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందినప్పటికీ ఐదుగురు అభ్యర్థులు నిర్దిష్ట గడువులోగా ఆయా కళాశాలల్లో చేరలేదు. దీంతో ఆ ఐదు సీట్లు ఖాళీగా మిగిలాయి. ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఓసీ జనరల్ కేటగిరీకి చెందిన ఒక సీటు, సురభి వైద్య కళాశాలలో బీసీ-ఈ జనరల్ కేటగిరీకి చెందిన ఒక సీటు, నోవా వైద్య కళాశాలలో బీసీ-డి జనరల్, బీసీ-బీ మహిళా, ఎస్టీ మహిళా కేటగిరీల్లో ఒక్కో సీటు చొప్పున ఖాళీగా ఉన్నాయి. ఈ సీట్లను మెరిట్ ఆధారంగా భర్తీ చేయనున్నారు.


వీరికి అర్హత లేదు

గత కౌన్సెలింగ్ విడతల్లో ఇప్పటికే సీట్లు పొందినవారు, మొదటి దశలో వెబ్ ఆప్షన్లు నమోదు చేయని అభ్యర్థులు ఈ విడతకు అర్హులు కారు. మేనేజ్‌మెంట్ కోటాలో ఎంబీబీఎస్ లేదా బీడీఎస్ కోర్సుల్లో ఇప్పటికే చేరి కొనసాగుతున్నవారు, మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) కౌన్సెలింగ్ ద్వారా ఇతర రాష్ట్రాల్లో ప్రవేశాలు పొందినవారు కూడా ఈ ప్రక్రియలో పాల్గొనలేరు.సీటు కేటాయింపు పొందిన అభ్యర్థులు విశ్వవిద్యాలయ ఫీజుగా రూ.12,000ను ఆన్‌లైన్‌లో చెల్లించి అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

సీటు వదులుకుంటే భారీ జరిమానా

చివరి విడత ప్రవేశాల్లో సీట్లను వృథా చేయడం, సీటు బ్లాకింగ్‌కు పాల్పడటాన్ని అరికట్టేందుకు విశ్వవిద్యాలయం కఠిన నిబంధనలు విధించింది. స్ట్రే వేకెన్సీ రౌండ్‌లో సీటు పొందిన అభ్యర్థి కళాశాలలో చేరకపోయినా, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పిం చకపోయినా లేదా ప్రవేశం పొందిన తర్వాత కోర్సును మధ్యలో వదిలేసినా నిబంధనల ప్రకారం రూ.20 లక్షల జరిమానా విధిస్తామని హెచ్చరిం చింది. అంతేకాకుండా కేఎన్ఆర్‌యూహెచ్ఎస్ పరిధిలోని ఎంబీబీఎస్ ప్రవేశాల నుంచి మూడేళ్లపాటు డిబార్ చేస్తామని రిజిస్ట్రార్ స్పష్టం చేశారు.

• పూలనే పూజించే గొప్ప పండుగ బతుకమ్మ







రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని పోచమ్మకుంట,రామకృష్ణాపూర్ పల్లె, నేవూరి పల్లె గంగమ్మ గుడి, ఎల్లయ్యకుంట వద్ద సుమారు రూ.25 లక్షలతో నిర్మించిన నాలుగు బతుకమ్మ తెప్పలు, నిమజ్జన ఘాట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.<మహిళలకు బతుకమ్మ నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రకృతిని ఆరాధిస్తూ,ఆటపాటలతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

– ప్రజానావ, రుద్రంగి

ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తా



• బీసీ ఉద్యమ నేత పిట్టల భూమేష్

ప్రజానావ, సిరిసిల్ల: బీసీలకు చట్టసభలు, విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, పార్లమెంట్‌లో చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ ఉద్యమ నాయకుడు పిట్టల భూమేష్ డిమాండ్ చేశారు. ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏలో చేర్చే విషయంలో ఇప్పటికే ఉన్న 57 కులాలకు నష్టం కలగకుండా రిజర్వేషన్లు పెంచాలని కోరారు.ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించగా, పోలీసులు అరెస్టు చేసి ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అయినప్పటికీ తన దీక్షను విరమించేది లేదని, ముఖ్యమంత్రి ప్రకటనను బట్టి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని పిట్టల భూమేష్ స్పష్టం చేశారు.తునికి మల్లయ్య ,రేగుల మల్లికార్జున్ రేగుల రాజ్ కుమార్, కాసర వేణి పుల్లయ్య, పిట్టల వెంకటేశం, పెండ్యాల శంకర్, తునికి నరసయ్య, తునికి నరేష్, సురుగు నరేష్, రేగుల నారాయణ, రేగుల రాజేశం, లాల దేవయ్య, కందుల క్రాంతి కుమార్,ఏంబేరి దేవరాజు,పిట్టల అరుణ్ కుమార్, రేగుల రాజ్ కుమార్ ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి రేపు తంగళ్లపల్లిలో ప్రత్యేక వేదిక

ప్రజానావ, తంగళ్లపల్లి: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 23న తంగళ్లపల్లిలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయనున్నట్లు నిజామాబాద్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక–II (సీజీఆర్ఎఫ్–II) చైర్‌పర్సన్ కె. కిషన్ తెలిపారు. మండేపల్లి రోడ్డులోని ఫ్రెండ్స్ క్లబ్‌లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తంగళ్లపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను వేదిక దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని సూచించారు. సంబంధిత మండలాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వేదికకు హాజరుకావాలని కిషన్ కోరారు.

అమరవీరుల సేవలు చిరస్మరణీయం

• ఎస్పీ మహేష్ బి. గితే

ప్రజానావ, వేములవాడ: శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులోని పోలీసు అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయుధ పోలీసులు శోక శస్త్రం నిర్వహించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల స్మారకార్థం అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. గత ఏడాది నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అమరులైన 154 మంది పోలీసుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతర్గత భద్రత విధుల్లో ఎనిమిది మందికి పైగా పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే గతంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో వారు చూపిన తెగువ, అంకితభావం స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన సీఆర్‌పీఎఫ్ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పోలీసుల త్యాగాలు స్ఫూర్తిదాయకం



• ఎస్పీ మహేష్ బి.గితే

ప్రజానావ, చందుర్తి: శాంతి భద్రతల పరిరక్షణకై విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) నిర్వహించి, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులుశోక్ శ్రస్త్ నిర్వహించి, మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.శాంతి భద్రతల పరిరక్షణకై సవాళ్లను ధీటుగా ఎదురించి, ప్రాణాలను సైతం త్యాగం చేసి, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, విధి నిర్వహణలో భాగంగా ఎన్నో జరిలమైన సవాళ్లు ఎదురవుతున్నా అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామని అన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను ఎస్పీ ఆరా తీశారు.వారు విన్నవించిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు.పోలీస్ అమరవీరులను స్మరిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈకార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి



• ఎస్పీ మహేష్ బి.గితే

ప్రజానావ, కోనరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా బుధవారం కోనరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తనిఖీ చేశారు. కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతగా మెలగాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థపై అధికారులు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు,ఓటీపీ మోసాలు,డిజిటల్ అరెస్టుల వంటి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,డయల్ 112 కు కాల్ రాగానే పెట్రోలింగ్,బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.ఎస్పీ వెంట సిఐ రవికుమార్, ఎస్.ఐ రామ్మోహన్, సిబ్బంది ఉన్నారు.



కోరుట్లలో బీజేపీ నేతపై కత్తితో దాడి

• దుర్గామాత నిమజ్జనం సందర్భంగా వివాదం

• ముగ్గురు నిందితుల అరెస్ట్

ప్రజానావ, కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్లలో బీజేపీ నాయకుడు గుద్దేటి రాజేందర్‌పై కత్తితో దాడి చేసిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. దసరా పండుగ సందర్భంగా దుర్గామాత నిమజ్జనం నేపథ్యంలో తలెత్తిన వివాదమే దాడికి కారణమని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 21న తెల్లవారుజామున పట్టణంలోని అర్బన్ కాలనీలో ఉన్న దుర్గామాత ఆలయం వద్ద రాజేందర్‌కు కిరణ్, అజయ్, జ్ఞానదీప్‌తో గొడవ జరిగింది. ఈ క్రమంలో కిరణ్, అజయ్ రాజేందర్‌ను పట్టుకోగా, జ్ఞానదీప్ కత్తితో దాడి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనలో రాజేందర్ ఎడమ భుజంతో పాటు మెడ ఎడమ వైపు గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కోరుట్ల పోలీసులు.. నిందితులు కిరణ్, అజయ్, జ్ఞానదీప్‌లను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు. పండుగల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల సీఐ కె. తిరుపతి, ఎస్ఐ జి. శ్యామ్‌రాజ్ హెచ్చరించారు.



అంబరాన్నంటిన దసరా సంబరాలు

డప్పు వాయిద్యాలతో జమ్మి చెట్టు వద్దకు గ్రామ పెద్దలు
సర్పంచ్ అచ్చన మమతా శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా జమ్మి పూజ
ఘనంగా రావణ దహన వేడుకల్లో పాల్గొన్న గ్రామ ప్రజలు


ప్రజానావ, ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండ లం, రాయపోలు గ్రామంలో దసరా సంబ రాలు అంబరాన్నంటాయి. దసరా పర్వది నం సందర్భంగా సాయంకాలం వేళ గ్రామం లోని యువకులు, గ్రామ పెద్దలు అందరూ ఉత్సాహంగా డప్పు వాయి ద్యాలతో జమ్మి చెట్టు వద్దకు వెళ్లారు. అక్కడ జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కులు మొక్కుకున్నారు. అనంతరం జమ్మి ఆకును బంగారంగా భావించి ఒకరి కొకరు ఇచ్చుకుంటూ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అచ్చన మమతా శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మి చెట్టు విశిష్టత దసరా రోజున జమ్మి చెట్టును పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్తూ తమ ఆయుధాలను జమ్మి చెట్టుపైనే దాచారని పురాణాలు చెబుతున్నాయి. అం దుకే ఈ రోజున జమ్మి చెట్టును దర్శిం చుకుంటే విజయం, సకల శుభాలు కలుగు తాయని భక్తుల విశ్వాసం. అనంతరం రాయపోలులోని హైస్కూల్ ప్రాంగణంలో రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా చేపట్టిన ఈ వేడుకను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రావణ దహనం సందర్భంగా టపాసులు పేల్చడంతో ప్రాంగణమంతా సందడిగా మారింది. పాటలు, సంగీతం మధ్య యువత ఉ త్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు రావణ దహనాన్ని ఆసక్తిగా తిలకిస్తూ పండుగ ఆనందాన్ని పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి, వార్డు సభ్యులు డొంకని మహేందర్ గౌడ్, పాశం నరసింహ గౌడ్, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు దొండ రమణా రెడ్డి, అచ్చన బీరప్ప పాల్గొన్నారు.



కేటీఆర్ ఆశీస్సులతో.. ఎమ్మెల్యే వివేకానంద్ జన్మదిన వేడుకలు

సేవే లక్ష్యంగా..
ప్రజాహితమే ఆశయంగా

ప్రజానావ, మేడ్చల్: బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకా నంద్ జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమా ల నడుమ ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వివేకానంద్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొ న్నారు. పుట్టినరోజును పురస్కరించుకొని పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన వేడుకల్లో వివేకానంద్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన 'గ్రీన్ ఇండియా ఛాలెం జ్'లో భాగంగా మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సందేశమిచ్చారు.అదేవిధంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సౌజన్యం తో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సుభాష్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియ ర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 100 మంది స్వచ్ఛం దంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను ఎమ్మెల్యే అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఆపదలో ఉన్నవారికి రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. తన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, తలసేమియా సొసైటీ సభ్యులకు, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యపరంగా అనుకూ లమైన వ్యక్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా రక్తదానం చేయ డం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణ దాతలుగా నిలవవచ్చని అన్నారు.ఈ కార్యక్ర మాల్లో డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీనివాస్‌తో పాటు వైద్య బృందం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాడు వెలవెల.. నేడు కళకళ!

కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్న చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్
దళారుల దందాలకు అడ్డుకట్ట.. అక్రమ వసూళ్లకు చెక్
రైతులు, వ్యాపారులకు అందుబాటులో ఉంటూ సంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

ప్రజానావ, కోదాడ: ఒకప్పుడు వెలవెలబోయిన కోదాడ వ్యవసాయ మార్కెట్ సంత నేడు కళకళలాడేలా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. రైతులు, వ్యా పారుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సంతలో పారదర్శకమైన వ్యవస్థను అమలు చేయాలనే లక్ష్యంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఎలాంటి ఆర్భాటా లకు తావివ్వకుండా, సాదాసీదాగా ఉంటూ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం ఆమె పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.

దళారుల పెత్తనానికి అడ్డుకట్ట!

గతంలో సంతలో దళారుల బెదిరింపులు, పీసీ పేరుతో వసూళ్లు జరిగేవని, రైతులు, వ్యాపారులు పలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని స్థానికంగా చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితులకు అడ్డు కట్ట వేస్తూ రైతులు, వ్యాపారులు నేరుగా సంతకు వచ్చి కొనుగోళ్లు, అమ్మకాలు నిర్వహించుకునేలా పారదర్శక వాతావరణాన్ని కల్పించేందుకు చైర్‌పర్సన్ తిరుపతమ్మ సుధీర్ చర్యలు చేపడు తున్నారు. ఎలాంటి బెదిరింపులు, అక్రమ వసూ ళ్లకు తావులేకుండా మార్కెట్ కార్యకలాపాలు సాగాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు.

చెక్‌పోస్టుల వద్ద స్వయంగా తనిఖీలు

మార్కెట్ ఆదాయానికి గండి పడకుండా, ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారుల వాహనాల రాకపోకలు, చెక్‌పోస్టుల నిర్వహణపై చైర్‌పర్సన్ ప్రత్యేక నిఘా ఉంచుతున్నారు. చెక్‌పోస్టుల వద్దకు స్వయంగా వెళ్లి రికార్డులను పరిశీలిస్తూ, ఆదాయ వసూళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుం టున్నారు. అవసరమైన సందర్భాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా తనిఖీలు నిర్వహిస్తూ మార్కెట్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు. నిబంధనల అమలులో రాజీ పడకుండా వ్యవహరిస్తూ మార్కెట్ వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు ప్రయత్నిస్తున్నారు.



రైతులు, వ్యాపారుల సమస్యలపై దృష్టి

మార్కెట్ అభివృద్ధి అంటే కేవలం ఆదాయం పెంచడమే కాకుండా, సంతకు వచ్చే రైతులు, వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం కూడా ముఖ్యమని తిరుపతమ్మ సుధీర్ భావిస్తున్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై దృష్టి సారిస్తు న్నారు. రైతులు, వ్యాపారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ, పాలకవర్గ సభ్యులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుం టున్నారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, చెక్‌పోస్టుల నిర్వహణ వంటి అంశాల్లో క్రమ శిక్షణతో కూడిన వ్యవస్థను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.



కష్టపడిన కార్యకర్తకు కీలక బాధ్యతలు

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలోనూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వేపూరి తిరుపతమ్మ సుధీర్‌కు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బాధ్యతలు అప్పగించారు. పార్టీ పట్ల విధేయతతో పనిచేయడంతో పాటు, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలనే ఆలోచనతో ఆమెకు ఈ బాధ్యతలు దక్కినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మార్కెట్‌లోని లోటుపాట్లను గుర్తించి, రైతులు, వ్యాపారులకు అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పాలకవర్గ సభ్యులు, సంబంధిత సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

సింప్లిసిటీనే ప్రత్యేకత.. అభివృద్ధే లక్ష్యం

పదవిలో ఉన్నామనే అర్భాటం కంటే, అప్పగిం చిన బాధ్యతను సమర్థంగా నిర్వహిం చడమే ముఖ్యమనే ధోరణితో తిరుపతమ్మ సుధీర్ పని చేస్తున్నారని మార్కెట్ వర్గాలు అభిప్రాయ పడుతు న్నాయి. రైతులకు మేలు జరగాలి, వ్యాపారులకు ఇబ్బందులు ఉ ండకూడదు, మార్కె ట్ ఆదాయం పెరగాలి, అక్రమాలకు తావుండకూడదన్న లక్ష్యం తో ఆమె ముందుకు సాగుతున్నారు. మొత్తంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ సంతలో పారద ర్శకత, పరిశుభ్రత, రైతులకు సౌకర్యాలు, ఆదా య వృద్ధి వంటి అంశాలపై చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ప్రత్యేక దృష్టి సారించడం చర్చనీయాంశంగా మారింది.

రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 19 రగ్బీ పోటీలకు 24 మంది ఎంపిక

ప్రజానావ, చేగుంట: ఈ రోజు చేగుంటలోని ఇండోర్ మల్టీ పర్పస్ స్టేడియం గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 19 బాల,బాలికల రగ్బీ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి దాదాపు 56 మంది బాల,బాలికలు పాల్గొనగా అందులో నుండి మంచి ప్రతిభ చూపిన 12 మంది బాలికలు,12 బాలురను ఎంపిక చేసినట్టు మెదక్, సిద్దిపేట సంగారెడ్డి జిల్లాల ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగరాజు, సమ్మయ్య,గణపతి కోచ్ కరణం గణేష్ రవికుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బాలికల విభాగం లో ఎంపికైన వారు గాయత్రి, దివ్య, లాస్య, సారిబ, ఎస్తేర్ రాణి,మమత,వర్ష శ్రీ, అక్షయ, నందిని, ప్రియాంక, శ్రేయ, బాలుర విభాగంలో నరేష్, ప్రభాస్, విష్ణు,పండిత్, ప్రశాంత్, కార్తీక్, పండరి, నితిన్, మణికంఠ, కార్తీక్, ప్రశాంత్ తదితరులు ఎంపికయ్యారు.ఎంపికైన వీరు ఈ నెల 23 నుండి 25 వరకు రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని ఎవీ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్ గ్రౌండ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.వీరి ఎంపిక పట్ల వివిధ కాలేజీల ప్రిన్సిపల్స్,పీడీ లు వివిధ పార్టీల రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.







ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి శ్రీరాముడి బాణం బహూకరణ

ప్రజానావ, హనుమకొండ: విజయదశమి ఉ త్సవ సమి తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనమైన రావణ వధ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ శ్రీరాముడి బాణాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా విజయ దశమి పర్వదినం సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించిన రావణ వధ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయదశమి ఉ త్సవ సమితి అధ్యక్షుడు రావుల సుదర్శన్, హనుమకొండ మాజీ శాసన సభ్యులు ధర్మారావు, ఎనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద
విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ...
అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి.
పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,

కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజానావ, జగిత్యాల: విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పో యిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లా లో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్ అధికారులు, అమర వీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణిం చిన పోలీసు అమరవీరులకు పోలీసు అది, కారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు, ధైర్యసాహసాలు, విధి పట్ల అంకిత భావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల రక్షణలో భాగంగా 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా నేరాల నియంత్రణ, ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రకృతి వైపరీ త్యాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణా లను కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది కష్టపడి, ఎన్నో వ్యక్తిగత త్యాగాలు చేస్తూ ప్రజల రక్షణ కోసం అంకిత భావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అమర వీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత బాధ్యతాయుతంగా, వృత్తి నైపుణ్యంతో, మానవీ య దృక్పథంతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ సిబ్బందికి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను కూడా స్మరించుకోవడం మన బాధ్యత అని తమ కుటుంబ సభ్యులను కోల్పోయి నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతున్న అమర వీరుల కుటుంబాల త్యాగం, సహనం, మనో ధైర్యం ఎంతో గొప్పవని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ందుకు వ్యాసరచన పోటీలు, పోలీస్ స్టేషన్ల ఓపెన్ హౌ స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశాలు వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పోలీస్ శాఖకు, ప్రజలకు మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ధైర్యసాహసాలు, సేవాభావం, అంకితభావం జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు, సమాజ సేవకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి ఉ ంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నా రు. పోలీసులు తమ కుటుం బాలకు దూరంగా ఉంటూ, పండుగలు, సెలవు రోజుల్లోనూ ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహి స్తున్నారని తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉ ంటాయని భరోసా ఇచ్చారు. అమరవీరుల కుటుంబ సభ్యుల సంక్షేమం, పిల్లల విద్య, వారికి అందాల్సిన ప్రభుత్వ సహాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వారి సమస్యలను సానుభూతితో పరిశీలించి, పరిష్కారానికి కృషి చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వ యంతో పనిచేస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ, పారదర్శకత, జవాబుదారీతనం, మానవీయ దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అమరవీరుల ధైర్య సాహసాలు, త్యాగాలను మాటల్లోనే కాకుండా, వారి స్ఫూర్తితో నిజాయి తీగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలం దించడం ద్వారా గౌరవించాలని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు మరో సారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపో తాయని అన్నారు. కార్యక్రమానికి హాజరైన అమర వీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థుతులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనశీత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.











కివీస్‌తో సమరానికి ఢీ

నేటి నుంచి ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం

• భారత్‌కు సవాల్‌గా నిలవనున్న పేస్ పిచ్‌లు • బుమ్రా, హార్దిక్ దూరం.. జట్టులో భువీ, వరుణ్

క్రైస్ట్‌చర్చ్: వరుస విజయాలతో ఊపుమీదున్న భారత జట్టు న్యూజిలాండ్‌తో టీ20 సమరానికి సిద్ధమైంది. గురువారం ప్రారంభం కానున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి పోరుతోనే శుభారంభం చేయాలని శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా పట్టుదలగా ఉంది. అయితే, వెస్టిండీస్‌తో స్వదేశంలో సిరీస్ ముగిసిన వెంటనే సుదీర్ఘ ప్రయాణం చేసి న్యూజిలాండ్‌కు చేరుకున్న భారత ఆటగాళ్లకు విశ్రాంతి తీసుకోవడంతోపాటు స్థానిక వాతావరణానికి అలవాటుపడేందుకు, సాధన చేసేందుకు కేవలం రెండు రోజులే లభించాయి. దీంతో ప్రయాణ అలసటను అధిగమించడం జట్టుకు కీలకం కానుంది. మరోవైపు, సొంతగడ్డపై ఆడుతున్న న్యూజిలాండ్ పేస్‌కు అనుకూలించే పరిస్థితులను ఉపయోగించుకుని భారత బ్యాటర్లను కట్టడి చేయాలని భావిస్తోంది.

బ్యాటింగ్‌లో బలంగా భారత్

అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ వంటి దూకుడైన బ్యాటర్లు భారత జట్టుకు ప్రధాన బలం. 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు దక్కడం అనుమానంగానే కనిపిస్తున్నా.. బ్యాటింగ్ విభాగంలో భారత్‌కు మంచి అవకాశాలున్నాయి. అయితే, న్యూజిలాండ్‌లో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అనుభవం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, శివమ్ దూబేలకు మాత్రమే ఉంది. మిగతా బ్యాటర్లు అక్కడి చల్లటి వాతావరణం, వేగం, స్వింగ్‌కు అనుకూలించే పిచ్‌లకు త్వరగా అలవాటు పడాల్సి ఉంటుంది. 2022లో నాపియర్‌లో ఇరు జట్ల మధ్య జరిగిన చివరి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా డక్‌వర్త్–లూయిస్ పద్ధతిలో టైగా ముగిసింది. అయినప్పటికీ ఆ సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. ఈసారి కూడా అదే ఆధిపత్యాన్ని కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. ఆసియా క్రీడల్లో వరుసగా రెండోసారి స్వర్ణం సాధించిన భారత జట్టు.. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌ను డ్రాగా ముగించుకుని ఈ పోరుకు సిద్ధమైంది.

బౌలింగ్‌పైనే అసలు పరీక్ష

భారత జట్టు బౌలింగ్ విభాగానికి ఈ సిరీస్ కీలక పరీక్షగా మారనుంది. గాయాల కారణంగా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా జట్టుకు దూరమయ్యారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తిరిగి జట్టులోకి రావడం, ఫిట్‌నెస్ సాధించిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అందుబాటులో ఉండటం ఊరటనిచ్చే అంశాలు. అయితే, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబేల బౌలింగ్ సామర్థ్యంపై సందేహాలున్నాయి. ఎనిమిదో స్థానంలోనూ బ్యాటింగ్ చేయగల ఆటగాడిని జట్టులో ఉంచే వ్యూహాన్ని భారత్ కొనసాగించే అవకాశముంది. ఈ నేపథ్యంలో బౌలింగ్ కూర్పును సమర్థంగా సిద్ధం చేసుకోవడంపై జట్టు యాజమాన్యం దృష్టి సారించనుంది.

పేస్ బలంతో కివీస్ సవాల్

మిచెల్ సాంట్నర్ నాయకత్వంలోని న్యూజిలాండ్ జట్టు భారత బ్యాటర్లకు గట్టి పరీక్ష పెట్టేందుకు సిద్ధమైంది. జాకబ్ డఫీ, మాట్ హెన్రీ, ఆడమ్ మిల్నే, లాకీ ఫెర్గూసన్, కైల్ జేమీసన్, బ్లెయిర్ టిక్నర్‌లతో పేస్ విభాగం పటిష్ఠంగా ఉంది. ఫిన్ అలెన్, గ్లెన్ ఫిలిప్స్ వంటి దూకుడైన బ్యాటర్లు కూడా కివీస్‌కు కీలకం. గాయం కారణంగా రచిన్ రవీంద్ర దూరం కావడంతో సీనియర్ బ్యాటర్ డెవాన్ కాన్వేకు బ్యాటింగ్ ఆర్డర్‌లో పైస్థానంలో ఆడే అవకాశం లభించనుంది. సిరీస్ మొత్తం పిచ్‌ల స్వభావం మారుతుందని, పరిస్థితులకు అనుగుణంగా ఇరు జట్లు తమ వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంటుందని న్యూజిలాండ్ కెప్టెన్ సాంట్నర్ పేర్కొన్నాడు. భారత్‌తో మ్యాచ్‌లను సులభతరం చేసేలా ఫ్లాట్ పిచ్‌లు రూపొందించడం సరైన వ్యూహం కాదని అభిప్రాయపడ్డాడు. ఈ ఏడాది భారత్–న్యూజిలాండ్ క్రీడా సంబంధాలకు వందేళ్ల పూర్తవుతున్న నేపథ్యంలో టీ20 సిరీస్ తర్వాత ఐదు వన్డేలు, రెండు టెస్టులు కూడా జరగనున్నాయి.

జట్ల అంచనా

భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్.

న్యూజిలాండ్ జట్టు: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైకేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, జాక్ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, బెవన్ జాకబ్స్, కైల్ జేమీసన్, ఆడమ్ మిల్నే, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, టిమ్ సీఫర్ట్, నాథన్ స్మిత్.

వెల్‌డన్ భారత్

• ఒకేరోజు ఐదు స్వర్ణాలు సహా 22 పతకాలు
• పారా క్రీడల్లో సత్తా చాటుతున్న క్రీడాకారులు
• మొత్తం 62 పతకాలతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానం





నగోయా: ఆసియా పారా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేటలో సత్తా చాటుతున్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో అదరగొడుతూ బుధవారం ఒక్కరోజే ఐదు స్వర్ణాలు సహా 22 పతకాలు సాధించారు. దీంతో భారత్ ఖాతాలో మొత్తం పతకాల సంఖ్య 62కు చేరింది. పతకాల పట్టికలో ఐదో స్థానానికి ఎగబాకింది. భారత అథ్లెట్లు సిమ్రాన్ (మహిళల 100 మీటర్ల టీ12), ప్రవీణ్ కుమార్ (పురుషుల హైజంప్ టీ44/64), సచిన్ ఖిలారీ (పురుషుల షాట్‌పుట్ ఎఫ్46) తమ విభాగాల్లో స్వర్ణాలు సాధించడంతో పాటు గేమ్స్ రికార్డులను నెలకొల్పారు. దిలీప్ గవిట్ (పురుషుల 100 మీటర్ల టీ47), ఆయుష్ వర్మ (పురుషుల షాట్‌పుట్ ఎఫ్53) కూడా పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఇప్పటివరకు భారత్ 14 స్వర్ణాలు, 22 రజతాలు, 26 కాంస్యాలతో కలిపి మొత్తం 62 పతకాలు సాధించింది. ఇందులో అథ్లెటిక్స్ నుంచే 13 స్వర్ణాలు, 14 రజతాలు, 15 కాంస్యాలు వచ్చాయి. శనివారంతో ముగియనున్న ఎనిమిది రోజుల ఈ క్రీడల్లో భారత్ మరిన్ని పతకాలు సాధించే అవకాశాలున్నాయి.

సిమ్రాన్ డబుల్ ధమాకా

దృష్టి లోపం ఉన్న భారత స్ప్రింటర్ సిమ్రాన్ మరోసారి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. మహిళల 100 మీటర్ల టీ12 విభాగంలో 12.02 సెకన్లలో గమ్యాన్ని చేరి స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. ఇరాన్‌కు చెందిన హజర్ సఫర్జాదె 12.30 సెకన్లతో రజతానికి పరిమితమైంది. అంతకుముందు మహిళల 200 మీటర్ల విభాగంలోనూ సిమ్రాన్ పసిడి పతకం సాధించింది. ఈ రెండు ఈవెంట్లలోనూ గేమ్స్ రికార్డులు నెలకొల్పడం విశేషం. కఠినమైన ఆహార నియమాలు, శారీరక అలసటను అధిగమిస్తూ 26 ఏళ్ల సిమ్రాన్ ఈ ఘనత సాధించింది.

అథ్లెటిక్స్‌లో పతకాల పంట

భారత అథ్లెటిక్స్ బృందం మొత్తం 62 ఈవెంట్లలో పోటీపడుతూ 60 ఈవెంట్లలో పతకాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో 41 పతకాలు సాధించింది. బుధవారం ఉదయం ఆయుష్ వర్మ షాట్‌పుట్ ఎఫ్53 విభాగంలో స్వర్ణం సాధించి భారత్ పతకాల వేటను ప్రారంభించాడు. అనంతరం ప్రవీణ్ కుమార్ హైజంప్ టీ44/64, సచిన్ ఖిలారీ షాట్‌పుట్ ఎఫ్46 విభాగాల్లో పసిడి పతకాలు గెలిచారు. పురుషుల 100 మీటర్ల టీ46/47 ఉమ్మడి విభాగంలో దిలీప్ గవిట్ 10.69 సెకన్లలో లక్ష్యాన్ని చేరి స్వర్ణం సాధించాడు. ఇదే ఈవెంట్‌లో మహమ్మద్ మొర్సింగనకత్ బాసిల్ 10.72 సెకన్లతో గేమ్స్ రికార్డు నెలకొల్పి రజత పతకాన్ని అందుకున్నాడు. మహిళల 100 మీటర్ల టీ35 విభాగంలో ప్రీతి పాల్ రజతం సాధించింది. మంగళవారం జరిగిన 200 మీటర్ల టీ35 పోటీలోనూ ఆమె రెండో స్థానంలో నిలిచింది.

ఆర్చరీ, స్విమ్మింగ్, పవర్‌లిఫ్టింగ్‌లోనూ మెరుపులు

పారా ఆర్చరీలో చేతులు లేని భారత ఆర్చర్ శీతల్ దేవి.. పాయల్ నాగ్‌తో కలిసి మహిళల డబుల్స్‌లో రజత పతకాన్ని సాధించింది. ఫైనల్లో చైనా జోడీ చేతిలో ఓటమి ఎదురైంది. పారా స్విమ్మింగ్‌లో దృష్టి లోపం ఉన్న రవి కార్తిక్ బుడిగినా పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఎస్13 విభాగంలో రజతం గెలిచాడు. అతడు 1 నిమిషం 10.10 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. పురుషుల బ్రెస్ట్‌స్ట్రోక్ ఎస్‌బీ13 విభాగంలో హిమాంశు నందల్ 1 నిమిషం 20.72 సెకన్లతో కాంస్య పతకాన్ని అందుకున్నాడు. పవర్‌లిఫ్టింగ్ మహిళల 67 కిలోల విభాగంలో పోలియో బాధితురాలు కస్తూరి రాజమణి రజత పతకం సాధించింది. ఇది ఆమె కెరీర్‌లోనే గొప్ప విజయంగా నిలిచింది. బ్యాడ్మింటన్‌లోనూ భారత ఆటగాళ్లు సత్తా చాటుతున్నారు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్4 విభాగంలో సుహాస్ యతిరాజ్, నవీన్ శివకుమార్, అభిజీత్ సఖుజా సెమీఫైనల్‌కు చేరడంతో భారత్‌కు మూడు పతకాలు ఖాయమయ్యాయి.

ఎస్‌బీఐ ఖాతాదారుల డేటా లీక్

• డార్క్ వెబ్‌లో 3,897 మంది వ్యక్తిగత వివరాలు
• బ్యాంకు ఖాతాల్లోని సొమ్ముకు పూర్తి భద్రత
• 3.75 లక్షల రికార్డుల ప్రాథమిక పరిశీలనలో గుర్తింపు
• సైబర్ భద్రతా సంస్థతో విచారణ

న్యూఢిల్లీ: ఎస్‌బీఐ ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం డార్క్ వెబ్‌లో బయటపడిందన్న అనుమానాలపై బ్యాంకు దర్యాప్తు చేపట్టింది. ప్రాథమికంగా 3.75 లక్షల రికార్డులను పరిశీలించగా.. 3,897 మంది ఖాతాదారులకు సంబంధించిన సున్నితమైన వివరాలు ఉన్నట్లు గుర్తించింది. అయితే ప్రభావిత ఖాతాదారుల సొమ్ముకు పూర్తి భద్రత ఉందని, బ్యాంకు కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావం పడలేదని వెల్లడించింది. పేర్లు, పుట్టిన తేదీలు, మొబైల్ నంబర్లు, ఈ–మెయిల్, నివాస చిరునామాలతోపాటు బ్యాంకు శాఖలు, సీఐఎఫ్ నంబర్లు, లీడ్ ఐడీలు, రుణాలకు సంబంధించిన సమాచారం బయటపడిన డేటాలో ఉన్నట్లు ప్రాథమిక పరిశీలనలో తేలింది. అక్టోబరు 16న ముప్పుల విశ్లేషణ సేవల సంస్థ, డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ, సెర్ట్–ఇన్ నుంచి హెచ్చరికలు అందినట్లు ఎస్‌బీఐ తెలిపింది. లీకేజీ మూలం, పరిధి, ఖాతాదారులకు ఎదురయ్యే ముప్పులను అంచనా వేసేందుకు సెర్ట్–ఇన్ గుర్తింపు పొందిన స్వతంత్ర సైబర్ భద్రతా సంస్థను నియమించింది. నివారణ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంది.

ఏఐ ఏజెంట్లతోనూ ముప్పు

కొన్ని స్వయంప్రేరిత ఏఐ మోడళ్లు తమకు ఇచ్చిన అనుమతుల పరిధిని దాటి భారత సంస్థల ప్రత్యక్ష వ్యవస్థల్లోకి ప్రవేశించి, వ్యక్తిగత, రహస్య వ్యాపార సమాచారాన్ని యాక్సెస్ చేసినట్లు సెర్ట్–ఇన్ హెచ్చరించింది. అప్లికేషన్ సెట్టింగులు, బహిరంగ కోడ్ రిపాజిటరీలు, క్లౌడ్ ఖాతాల్లోని లోపాలను ఇందుకు ఉపయోగించినట్లు తెలిపింది. మరోవైపు, ఈ ముద్రా లిమిటెడ్‌కు చెందిన ఎనిమిది ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ల ప్రైవేటు కీలు రాజీపడినట్లు సెర్ట్–ఇన్ వెల్లడించింది. వీటిలో ఆరు టీఎల్ఎస్, రెండు కోడ్ సైనింగ్ సర్టిఫికెట్లు ఉన్నాయి. వాటి దుర్వినియోగంతో నకిలీ సర్టిఫికెట్లు, వెబ్‌సైట్ల సృష్టి, సమాచార చోరీ, హానికరమైన కోడ్‌కు తప్పుడు ధ్రువీకరణ జరిగే ప్రమాదముందని హెచ్చరించింది.





లాభాల నుంచి నష్టాల్లోకి మార్కెట్లు!

• వరుసగా రెండో రోజూ సూచీల పతనం
• సెన్సెక్స్ 143, నిఫ్టీ 78 పాయింట్లు డౌన్
• బ్యాంకింగ్, విద్యుత్ షేర్లలో అమ్మకాలు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఆర్థిక, విద్యుత్ రంగాల షేర్లలో అమ్మకాలు, పెరిగిన ముడి చమురు ధరలు మదుపర్లను అప్రమత్తం చేశాయి. సెన్సెక్స్ 143.21 పాయింట్లు తగ్గి 73,709.69 వద్ద, నిఫ్టీ 77.60 పాయింట్లు నష్టపోయి 22,811.35 వద్ద ముగిశాయి. ఉదయం 829 పాయింట్లకు పైగా ఎగిసిన సెన్సెక్స్.. లాభాల స్వీకరణతో గరిష్ఠ స్థాయి నుంచి 1,450 పాయింట్లకు పైగా పడిపోయింది. చివర్లో కొంత కోలుకున్నా నష్టాల నుంచి బయటపడలేకపోయింది. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ షేర్లు నష్టపోగా.. ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. ఐటీ సూచీ 2.46 శాతం పెరిగింది. ఓవైపు మార్కెట్లు నష్టాల్లో ఉన్నా జియో ప్లాట్‌ఫామ్స్ రూ.30,213 కోట్ల ఐపీఓకు భారీ స్పందన లభించింది. తొలిరోజే 3.01 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇష్యూ ప్రారంభమైన 100 నిమిషాల్లోనే పూర్తిస్థాయిలో నిండిన ఈ ఐపీఓ దేశంలో వేగవంతమైన సబ్‌స్క్రిప్షన్ రికార్డు సృష్టించింది. మరోవైపు బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 111 డాలర్లు దాటింది. సోమవారం విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.1,148.64 కోట్ల షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.3,201.19 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.



హెచ్‌డీఎఫ్‌సీలో కీలక సమాచారం లీక్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో కీలక సమాచారం లీకేజీ ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఇద్దరు సీనియర్ అధికారులు గోప్యమైన సమాచారాన్ని బయటకు వెల్లడించారన్న అనుమానాలపై బ్యాంకు అంతర్గత విచారణ చేపట్టింది. లీకైన సమాచారం దుర్వినియోగమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తోంది. వాస్తవాల సేకరణ పూర్తయ్యాక తగిన చర్యలు తీసుకుంటామని బ్యాంకు ప్రతినిధి తెలిపారు. బ్యాంకు కొత్త ఎండీ, సీఈఓగా అనుప్ బాగ్చీ త్వరలో బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఈ వివాదం చోటుచేసుకోవడం గమనార్హం. ప్రస్తుత సారథి శశిధర్ జగదీశన్ పదవీకాలం అక్టోబరు 26తో ముగియనుంది. తిరిగి నియామకం కోరుకోవడం లేదని ఆయన ఇప్పటికే బోర్డుకు తెలిపారు. ఈ ఏడాది మార్చిలో నాన్–ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అతాను చక్రవర్తి పాలనాపరమైన అంశాలపై ఆందోళనలతో రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా సమాచార లీకేజీపై విచారణ ఫలితాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

రెండు గంటల్లోపే పూర్తిస్థాయి సబ్‌స్క్రిప్షన్



• జియో ఐపీఓకు భారీ స్పందన
• తొలిరోజే 3.01 రెట్లు దరఖాస్తులు
• రూ.30,213 కోట్ల ఇష్యూకు రూ.74,610 కోట్ల డిమాండ్

న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీకి చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు మదుపర్ల నుంచి భారీ స్పందన లభించింది. బుధవారం ప్రారంభమైన ఇష్యూ తొలి రోజే సాయంత్రం 5 గంటలకు 3.01 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ప్రారంభమైన 100 నిమిషాల్లోనే పూర్తిస్థాయి సబ్‌స్క్రిప్షన్ పొందింది. రూ.30,213 కోట్ల ఇష్యూలో 19.75 కోట్ల షేర్లకు గాను 59.44 కోట్ల షేర్ల కోసం బిడ్లు వచ్చాయి. గరిష్ఠ ఇష్యూ ధర రూ.1,119 చొప్పున లెక్కిస్తే బిడ్ల విలువ సుమారు రూ.66,500 కోట్లకు చేరింది. యాంకర్ ఇన్వెస్టర్ల కేటాయింపుతో కలిపి మొత్తం డిమాండ్ రూ.74,610 కోట్లుగా సమోదైంది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ) విభాగం 9.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్–ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 1.58 రెట్లు, ఉద్యోగుల విభాగం 1.30 రెట్లు, వాటాదారుల విభాగం 1.38 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందాయి. రిటైల్ మదుపర్ల నుంచి స్పందన మాత్రం 0.68 రెట్లకే పరిమితమైంది.

దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా రికార్డు

జియో ఇష్యూ విలువ రూ.30,213 కోట్లు. దీంతో 2024లో రూ.27,870 కోట్లతో రికార్డు సృష్టించిన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓను అధిగమించనుంది. జియో ఇష్యూలో కొత్తగా 27 కోట్ల షేర్ల వరకు జారీ చేస్తున్నారు. తద్వారా సమీకరించిన నిధులు కంపెనీకి చేరతాయి. హ్యుందాయ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇష్యూలు మాత్రం ఇప్పటికే ఉన్న వాటాదారుల వాటాల విక్రయం రూపంలో జరిగాయి. ఇక జియో ఐపీఓ ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.1,065–1,119గా ఉంది. గరిష్ఠ ధర వద్ద కంపెనీ విలువ సుమారు 108 బిలియన్ డాలర్లకు చేరనుంది. టెలికాం సేవలతో పాటు డిజిటల్ సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరించడంపై సంస్థ దృష్టి సారించింది. ప్రస్తుతం 53.33 కోట్ల మంది వినియోగదారులున్నారని కంపెనీ వెల్లడించింది. శుక్రవారం ముగియనున్న ఇష్యూలో తుది సబ్‌స్క్రిప్షన్ గణాంకాలు మారే అవకాశం ఉంది.

బంగారం, వెండి ధరలకు బ్రేక్

• 10 గ్రాముల పసిడి రూ.1,300 డౌన్
• కిలో వెండిపై రూ.1,600 తగ్గుదల



న్యూఢిల్లీ: దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు బుధవారం తగ్గాయి. ఢిల్లీలో 10 గ్రాముల 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.1,300 తగ్గి రూ.1,49,000కు చేరింది. కిలో వెండి ధర రూ.1,600 తగ్గి రూ.2,13,400గా నమోదైంది. రూపాయి బలోపేతం, అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన ధోరణి విలువైన లోహాలపై ఒత్తిడి పెంచాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 48 పైసలు పెరిగి రూ.94.43 వద్ద ముగిసింది. అధిక ముడిచమురు ధరలు ద్రవ్యోల్బణ ఆందోళనలను పెంచడం కూడా పసిడి ధరలపై ప్రభావం చూపిందని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 4,127.68 డాలర్ల వద్ద దాదాపు స్థిరంగా ఉండగా.. వెండి 0.48 శాతం తగ్గి 57.72 డాలర్లకు చేరింది. ఇరాన్–అమెరికా దౌత్య పరిణామాలపై అనిశ్చితితో ముడిచమురు ధరలు మళ్లీ పుంజుకోవడం విలువైన లోహాల కదలికలను ప్రభావితం చేస్తోంది.



చంద్రయాన్ ట్రైలర్ లాంచ్ వాయిదా

'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా తర్వాత నిర్మాత వేణు ఊడుగుల సమర్పణలో మరో ఆసక్తికర చిత్రం 'చంద్రయాన్' ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం వాయిదా పడింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్‌లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయని చిత్ర బృందం ప్రకటించింది. ట్రైలర్ విడుదలకు కొత్త తేదీని మాత్రం వెల్లడించలేదు. 'ప్రయాణానికి ముందు ఊహించని మలుపు ఎదురైంది. ట్రైలర్ లాంచ్ ప్రణాళికల్లో అనుకోని మార్పులు చోటుచేసుకున్నాయి. అసలు సందడి ఇంకా ముగియలేదు. కొత్త కౌంట్‌డౌన్ మొదలైంది. మరిన్ని వివరాల కోసం వేచి ఉండండి' అంటూ చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. శివకుమార్ ధీకొండ, స్వప్న ప్రియదర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేశ్, బలగం సత్యనారాయణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సింబా స్క్రీన్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రవీణ్ మొలక ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీనాథ్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. హాస్యంతో కూడిన అడ్వెంచర్ కథాంశంతో ఈ సినిమాను రూపొందించారు. ఈ నెల 30న చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నట్లు గతంలో ప్రకటించారు. అయితే ట్రైలర్ లాంచ్ వాయిదా పడటంతో సినిమా విడుదల తేదీపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లోనూ రిలీజ్ డేట్ లేకపోవడం గమనార్హం. అయితే సినిమా విడుదల వాయిదాపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఆకాశంలో ఒక తారలో పవర్‌ఫుల్ రోల్



'ఆకాశంలో ఒక తార'లో పవర్‌ఫుల్ రోల్ విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్న స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ మరో ఆసక్తికర చిత్రంతో సందడి చేయనున్నారు. మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా, పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'ఆకాశంలో ఒక తార'లో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాలో శ్రుతి పాత్రకు సంబంధించి ప్రస్తుతం ఆసక్తికరమైన వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఈ చిత్రంలో శ్రుతి హాసన్ బోల్డ్‌గా, స్వతంత్ర భావాలున్న మహిళ పాత్రలో కనిపించనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బలమైన, ప్రాధాన్యమున్న పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న ఆమె ఈ సినిమాలోనూ భిన్నమైన పాత్రలో కనిపిస్తారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. 'ఆకాశంలో ఒక తార'లో దుల్కర్ సల్మాన్ 'కృష్ణ' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయం అవుతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్, లైట్ బాక్స్ బ్యానర్లపై నందీవ్ గుణ్ణం, రమ్య గుణ్ణం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్ 20, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు.



30న ఆదర్శ కుటుంబం

విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వాస్తవానికి ఈ చిత్రం అక్టోబర్ 2న విడుదల కావాల్సి ఉండగా, అనివార్య కారణాలతో అక్టోబర్ 9కి వాయిదా పడింది. ఆ తేదీకి కూడా విడుదల కాకపోవడంతో వెంకటేశ్ అభిమానులు నిరాశ చెందారు. ఇటీవల నిర్మాత నాగవంశీ ఓ మీడియా సమావేశంలో అక్టోబర్ 30న సినిమాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తాజాగా దర్శకుడు త్రివిక్రమ్ కొత్త పోస్టర్‌ను విడుదల చేస్తూ తేదీని అధికారికంగా ప్రకటించారు. 'పరిపూర్ణమైన థియేటర్ల వినోదం కోసం ఎదురుచూడండి. అక్టోబర్ 30 నుంచి ప్రపంచవ్యాప్తంగా "ఆదర్శ కుటుంబం" సందడి చేయనుంది' అని త్రివిక్రమ్ పేర్కొన్నారు. దీంతో సినిమా విడుదలపై స్పష్టత రావడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, యువినా పార్థవి, రాజా ప్రైవల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వెంకటేశ్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను అలరించనుంది.



త్వరలో 'ఫౌజీ' మరో అప్‌డేట్!

ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా వీడియో

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఫౌజీ' నుంచి మరో ఆసక్తికరమైన అప్‌డేట్ రాబోతోంది. ఈ సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ రూపొందించిన 'ది వరల్డ్ ఆఫ్ ఫౌజీ' ప్రత్యేక వీడియోను అక్టోబర్ 23న విడుదల చేయనున్నట్లు మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత వై. రవిశంకర్ వెల్లడించారు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ అప్‌డేట్ రానుండటంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ ప్రత్యేక వీడియోలో సినిమా కథా నేపథ్యం, పాత్రలు, చిత్ర ప్రపంచానికి సంబంధించిన వివరాలు ఎలా ఉండబోతున్నాయనే ఆసక్తి నెలకొంది. దీంతో 'ఫౌజీ'పై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన చారిత్రక యుద్ధం నేపథ్యంలో సాగనుంది. ఇందులో ఇమాన్వీ కథానాయికగా నటిస్తుండగా, మిథున్ చక్రవర్తి, జయప్రద, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజున విడుదల కానున్న ప్రత్యేక వీడియోతో సినిమా కథా ప్రపంచంపై మరింత స్పష్టత వస్తుందని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

ట్విస్ట్ చెబితే రూ.కోటి



జ్యోతి పూర్వాజ్, పూర్వాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కిల్లర్' ట్రైలర్ విడుదలైంది. దర్శకుడు హరీశ్ శంకర్ ఈ ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 30న ప్రపంచవ్యాప్తంగా చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నారు. ధ్యానం నాన్నగారి ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్లపై పూర్వాజ్, పద్మనాభ రెడ్డి.ఎ. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో హరీశ్ శంకర్ మాట్లాడుతూ.. పరిమిత బడ్జెట్‌లో ఇంత నాణ్యమైన చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. ట్రైలర్‌లోనే సినిమా నిర్మాణ విలువలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. పూర్వాజ్, జ్యోతి పవన్ కల్యాణ్ అభిమానులని, వారి అభిమానమే తనను ఈ కార్యక్రమానికి వచ్చేలా చేసిందని చెప్పారు. న్యూరో లింక్ సాంకేతికత నేపథ్యంలో ఈ కథ సాగుతుందని హరీశ్ శంకర్ తెలిపారు. న్యూరో లింక్ వంటి సాంకేతికతకు సూపర్ షీని జోడిస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని సినిమాలో ఆసక్తికరంగా చూపించారని పేర్కొంటూ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు, సినిమా ద్వితీయార్ధంలోని కీలక మలుపును ఎవరైనా కచ్చితంగా ఊహించి చెబితే కోటి రూపాయల బహుమతి అందిస్తామని దర్శకుడు, నిర్మాత పూర్వాజ్ ప్రకటించారు. ఈ ప్రకటనతో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

Published And Owned By Adula Thirupathi, And Printed By Bommakanti Vinod Kumar, At Vangs Global Technologies Llp, #1-5-431/20/4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri, Telangana - 500010. And Published From D. No.: 8-3-228/157/A/1a, Rehmath Nagar, Jawahar Nagar, Yousufguda, Hyderabad, Telangana - 500045. **Editor: Adula Thirupathi. PRGI Regd No: TGTEL/26/A6187**, Email: Prajanaava@Gmail.Com. Phone No: 99484 33277.